## 1400 మందితో భారీ ఎత్తున యోగ కార్యక్రమం.. స్వచ్ఛందంగా పాల్గొన్న ప్రజలు

విశాలాంధ్ర - సీతంపేట : యోగాంధ్రా కార్యక్రమంలో భాగంగా పర్యాటక ప్రదేశాల్లో నిర్వహించే యోగ కార్యక్రమాన్ని గురువారం సీతంపేట ఎన్టీఆర్ అడ్వెంచర్ పార్కులో పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగింది. జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్, పాలకొండ శాసన సభ్యులు నిమ్మక జయకృష్ణ, సీతంపేట ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మరియు పాలకొండ సబ్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డితో సహా 14 వందల మంది పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ యోగా వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. యోగాంధ్రా కార్యక్రమాన్ని ఉద్యమంలా నిర్వహించాలని పేర్కొన్నారు. యోగాంధ్రాలో పెద్దఎత్తున మహిళలు, యువత పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పిలుపు మేరకు మే 21 నుండి జూన్ 21 వరకూ యోగాంధ్రా కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతోందని కలెక్టర్ అన్నారు. ప్రతీ రోజు గంట సేపు యోగా చేయడం వల్ల ఆరోగ్యం బాగుంటుందని, మనసు ప్రశాంతంగా ఉంటుందన్నారు. శరీరానికి అవసరమైన శక్తి యోగా వల్ల కలుగుతుందని తెలిపారు. యోగా మన వారసత్వ సంపదని, ప్రాచీన కాలంలో ఋషులు యోగా చేయడం వల్ల ఆరోగ్యంగా ఉండేవారని కలెక్టర్ అన్నారు. ఈనెల 21న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ విశాఖపట్నం వస్తున్నారని, యోగాంధ్రా ముగింపు దినోత్సవాన్ని ప్రధాని సమక్షంలో జరుగుతుందని తెలిపారు. పాలకొండ శాసన సభ్యులు నిమ్మక జయ కృష్ణ మాట్లాడుతూ దేశావ్యాప్తంగా మంచి కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రతీ ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని అన్నారు. అందరూ యోగా చేయాల్సిన అవసరం ఏర్పడిందని తెలిపారు. ప్రస్తుతం 40 సంవత్సరాలకే శరీరంలో అన్ని సమస్యలు వస్తున్నాయని, యోగాతో వాటిని జయించవచ్చని పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరు యోగాను జీవితంలో ఒక భాగంగా మలుచుకోవాలని సూచించారు. సీతంపేట ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి యశ్వంత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ యోగా అనేది అనాదిగా వస్తున్నదని, ప్రతీ రోజు యోగా చేయడం వల్ల రోజంతా ఉత్సాహంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఎ సహాయ ప్రాజెక్ట్ అధికారి జి చినబాబు, జిల్లా పర్యాటక శాఖ అధికారి నారాయణ రావు, జిల్లా వికలాంగుల సంక్షేమ శాఖ అధికారి కవిత, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి భాస్కరరావు ఐటీడీఏ సిబ్బంది పోలీస్ సిబ్బంది మరియు వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ కిందపడి రైతు మృతి

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని కామన్నదొర వలస గ్రామానికి చెందిన బురిడి రామా రావు రైతు (యువకుడు) పొలం పనులు చేస్తుండగా ట్రాక్టర్ కు ఆనుకొని ఉన్న రోట్ వేటర్ (దుక్కిసెట్ పార్ట్) తగిలి బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందారు.పోలీసులు అందించిన వివరాల ప్రకారం కామన్న దొరవలసలో మృతుడు బురిడిరామారావు గారు తన పొలం దుక్కుదున్నే నిమిత్తం ట్రాక్టర్ని రప్పించుకున్నారని, ఆట్రాక్టర్ వెనుక ఉన్న రోటవేటర్ కి ఉన్న మట్టి,గడ్డిని తీయమని ట్రాక్టర్ డ్రైవర్ చెప్పగా అతను రామారావు రోటవేటర్ వెనుకున్నటువంటి గడ్డితీస్తున్న క్రమంలో ట్రాక్టర్ డ్రైవర్ అయినా బురిడి ఉమామహేశ్వరరావు నిర్లక్ష్యంగా, అజాగ్రత్తగా ట్రాక్టర్ని నడపడం వల్ల సదరు రోటవేటర్ తాలూకా బ్లేడ్స్ రామారావు తల,చెయ్యి మరియు చాతి భాగాన్ని తగిలి తీవ్రగాయాలతో మృతి చెందారని పోలీసులు తెలిపారు. కుమారుడు తిలక్ కుమార్ ఇచ్చినఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం చేస్తున్నట్లు ఎస్సై ఎం రాజేష్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. రామరావు మృతిపట్ల కామన్నదొరవలస గ్రామస్తులతో పాటు సీతానగరం గ్రామస్తులు, వైఎస్సార్సీపీ నాయకులు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

విశాలాంధ్ర - సీతానగరం : పర్యావరణబీ పరి రక్షణ మనందరి బాధ్య తని, దీని కోసం విరివిగా చెట్లునాటాలని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ప్రజలకు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ పర్యావరణదినోత్సవం సందర్భంగా గురువారం మండలంలోని గాదెలవలస జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మొక్కలునాటే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా జనాభా పెరుగుదలతో అడవులు అంతరించి పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని ఆవేదన వెలిబుచ్చారు. భవిష్యత్ తరాల కోసం చెట్లను పెంచి పర్యావరణాన్ని పెంపొందించుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలిపారు. మొక్కలు నాటడం, వాటిని పెంచడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని ఆయన కోరారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణ కోసం పాటుపడుతూ ఉందని, ఈఏడాది కోటి మొక్కలు నాటడానికి ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు సంకల్పించారని ఎమ్మెల్యే విజయ చంద్ర తెలిపారు. ఈకార్యక్రమంలో అధి కారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో తహసిల్దార్ ప్రసన్నకుమార్ ఎంపీడీవో ఎంఎల్ఎన్ ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీఓ కుమార్ వర్మ, హెచ్ఎం మూడడ్ల శంకర్రావు, ఏఓ అవినాశ్, మండల శాఖ అధికారులు, మండల నాయకులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్

విశాలాంధ్ర - సీతంపేట : యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ పిలుపునిచ్చారు. విభిన్న ప్రతిభా వంతులు, హిజ్రాలు మరియు వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో "నిషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా మాదక ద్రవ్యాల వినియోగ నివారణపై అవగాహనకు వాక్ థాన్ కార్యక్రమం గురువారం సీతంపేటలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాలకొండ శాసన సభ్యులు నిమ్మక జయకృష్ణ సమక్షంలో జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగ వ్యతిరేక దృక్పదంతో యువత, మహిళలు, విద్యా సంస్థలు, ప్రజల భాగస్వామ్యంతో భారీ స్థాయిలో అవగాహన కల్పించాని అన్నారు. నిషా ముక్త్ భారత్ అభియాన్ ప్రారంభమై నప్పటి నుండి అనేక రకాల కార్యకలాపాలు వినూత్న పద్ధతుల ద్వారా దేశవ్యాప్తంగా ప్రచారం చేయడం జరుగుతుందన్నారు. యువత, ప్రజలు అవగాహన పెంపొందించు కోవాలని కోరారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడితే ఆరోగ్యం గుల్ల అవుతుందని, కుటుంబ ఆర్థిక స్థితి గతులు నాశనం అవుతుందని వివరించారు. వివిధ రూపాల్లో మాదక ద్రవ్యాలు ఉంటాయని, వాటిని గ్రహించి దూరంగా ఉండాలని ఆయన కోరారు. కుటుంబ స్థితిగతులు, సమాజంలో మాదక ద్రవ్యాల వినియోగం వలన నశించే సామాజిక గౌరవం, వారిపై ఉండే నిఘా వంటి అంశాలతో అనవసరంగా ఇబ్బందులు పడతారని అన్నారు. ఈ సందర్భంగా ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి సి. యశ్వంత్ కుమార్ రెడ్డి, విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు మరియు వయోవృద్ధుల సంక్షేమశాఖ సహాయ సంచాలకులు కె కవిత, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ అధికారి కె రామచంద్రరావు, ఐటిడిఏ సహాయ ప్రాజెక్ట్ అధికారి జి. చినబాబు, పర్యాటక శాఖ అధికారి ఎన్ నారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.

## విత్తనాలు పంపిణీను ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని గాదెలవలస రైతు సేవాకేంద్రం నందు వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఖరీఫ్ సీజన్ 2025-26 కి సంబంధించి సబ్సిడీతో వరి, పచ్చిరొట్ట పంట విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని పార్వతీపురం నియోజక వర్గ శాసన సభ్యులు బొనేల విజయచంద్ర చేతుల మీదుగా గురువారం నాడు ప్రారంభించారు.శాసనసభ్యులు విజయ్ చంద్ర మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు పచ్చిరొట్టపంట విత్తనాలకు 50శాతం సబ్సిడీకు ,వరి వంట విత్తనాలకు క్వింటాల్ కు వేయిరూపాయలు సబ్సిడీ రూపంలో అందజేయడం జరుగుతుందన్నారు. విత్తనాల్లో ఇస్తున్నఈసబ్సిడీనీ రైతులు అందరూ ఉపయోగించుకోవాలని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి అవినాష్ మాట్లాడుతూ మండలంలోగల అన్ని రైతు సేవాకేంద్రాల నందు వరి విత్తనాలు ముందుగా ప్రీ పొజీషన్ చేయడం జరిగిందని, వరివిత్తనాలు ఎంటియు 1121 బస్తా 960 రూపాయలు, ఏంటియు 1064 బస్తా 960 రూపాయలు, బిపిటి 3291బస్తా 960 రూపాయలు, బిపిటి 5204 బస్తా 825 రూపాయలు, ఎంటియు 7029 బస్తా960 రూపాయలు, ఆర్ జి ఎల్ 2537బస్తా990 రూపాయలకు ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే జీలుగ ఒక ప్యాకెట్ 615 రూపాయలు, కట్టే జనుము ఒక ప్యాకెట్ 545 రూపాయలు,పిల్లి పెసర ఒక ప్యాకెట్ 720/రూపాయలని తెలియచేశారు. ఈకార్యక్రమంలో తహసిల్దార్ ప్రసన్నకుమార్, ఎంపిడిఓ ఎం ఎల్ ఎన్ ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో కుమార్ వర్మ,మండల నాయకులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## సచివాలయాల్లో మొక్కలు నాటే కార్యక్రమం

విశాలాంధ్ర - సీతానగరం : పర్యావరణబీ పరిరక్షణ మనందరి బాధ్యతని, దీనిలో భాగంగా మండల కేంద్రంలోనూ అన్ని సచివాలయాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని గురువారం నాడు నిర్వహించినట్లు ఎంపీడీవో ఎం ఎల్ ఎన్ ప్రసాద్ తహసిల్దార్ ప్రసన్నకుమార్లు తెలిపారు. అంతర్జాతీయ పర్యావరణదినోత్సవం సందర్భంగా గురువారం మండలంలోని కార్యాలయాల్లో, అన్ని పాఠశాలల్లో, అన్ని గ్రామాల్లో విరివిగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఉపాధి హామీ పథకం , వెలుగు, ఐసిడిఎస్, విద్య, వైద్య తదితర శాఖల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించామన్నారు. ప్రపంచవ్యాప్తంగా జనాభా పెరుగుదలతో అడవులు అంతరించి పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని, భవిష్యత్ తరాల కోసం చెట్లను పెంచి పర్యావరణాన్ని పెంపొందించుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, డిప్యూటీ ఎంపీడీఓ కుమార్ వర్మ, డిప్యూటీ తహసిల్దార్ ఉమామహేశ్వరరావు, ఏఓ అవినాశ్, వెలుగు ఏపిఎం శ్రీరాములు, ఉపాధి హామీ పథకం ఏపీవో బాలకృష్ణ,మండల శాఖ అధికారులు పాల్గొన్నారు.

## చెరువులకు రక్షణ కల్పించండి : ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి సభ్యులు

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : ఆక్రమణలకు గురవుతున్న చెరువులకు రక్షణ కల్పించాలని ఉత్తరాంధ్రాక్షరాల పరిరక్షణ సమితి ప్రతినిధులు కోరారు.గురువారం ఆ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగల దాలి నాయుడు, చీఫ్ అడ్వైజర్ జగన్నాథ ప్రసాద్ రాయగురు, జిల్లా అధ్యక్షులు వి. శ్రీహరి, కార్యదర్శులు చుక్క చంద్రరావు, తీళ్ళ గౌరీ శంకర్రావు తదితరులు గరుగుబిల్లి మండలం గగబవలస గ్రామంలో పర్యటెన్షన్ కేంద్ర జల శక్తి అభియాన్ బృందాన్ని కలిసి వినతి పత్రం అందజేశారు. బృందంలోని మినిస్ట్రీ ఆఫ్ కామర్స్ డైరెక్టర్ తరుణా దోలియా, కేంద్ర వాటర్ కమిషన్ డిప్యూటీ డైరెక్టర్ నిఖిల్ జెఫ్, సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డు శాస్త్రవేత్త డి.అనంతరావు తదితరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని నీటి వనరులైన చెరువులు, కుంటలు, గెడ్డలు, వాగులు, వంకలు తదితరివి దాదాపు కబ్జాకు గురవుతున్నాయన్నారు. ఉత్తరాంధ్రలో పూర్వం సుమారుగా 50,000 పైచిలుకు చెరువులు ఉండేవని, రికార్డుల్లో 26,700 చూపిస్తున్నాయని, అందులో దాదాపు 90 శాతం వరకు ఆక్రమణలకు గురయ్యాయని అన్నారు. 10 శాతం మాత్రమే నీటి వనరులు ఉన్నాయన్నారు. ఉమ్మడి విజయనగరం, పార్వతీపురం జిల్లాల్లో ఒకప్పుడు 9763 చెరువుల ఉండగా ఇప్పుడు 1500 కూడా లేవన్నారు. పార్వతీపురం పట్టణం విషయానికి వస్తే లంకెల చెరువు, కోదువాని బంధ, నెల్లిచెరువు లక్ష్మనాయుడు చెరువు, పాత్రుని కోనేరు, బిళ్ళ బంధ, దేవుడి బంధ, కామయ్య బంధ, వరహాలు గెడ్డ తదితర నీటి వనరులన్నీ ఆక్రమణలకు గురయ్యాయి అన్నారు. కళ్ళ ముందే చెరువులు ఆక్రమణకు గురవుతున్నప్పటికీ సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. దీంతో కోట్లాది రూపాయలు విలువైన చెరువులు కనుమరుగ వుతున్నాయి అన్నారు. చెరువులు కనుమరు గవ్వటం వలన భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయన్నారు. గత ఐదు దశాబ్దాలుగా రైతులను నిరాశకు గురిచేస్తున్న జంఝావతి ప్రాజెక్టుకు మోక్షం కలిగించాలని కోరారు. 1976లో 13.5 0 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 24,640 ఎకరాలకు సాగునీరు అందించేందుకు ప్రాజెక్టు నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పటికీ ఐదు దశాబ్దాలు పూర్తి చేసుకున్న ప్రాజెక్టు పూర్తిస్థాయి పనులు పూర్తి కాలేదు అన్నారు. 2006లో అప్పటి ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి జనవరి ఒకటో తేదీన రబ్బరు డ్యామ్ ప్రాజెక్టును జాతికి అంకితం ఇచ్చారన్నారు. అయినప్పటికీ జంఝావతి పూర్తిస్థాయి పనులు పూర్తి కాకపోగా, ఉన్న రబ్బర్ డాం లిఫ్ట్ కెనాల్ కూడా మూలకు చేరాయన్నారు. జంఝావతి ప్రాజెక్టు పూర్తి కాకపోవడంతో చేసేందుకు పనులు లేక, వ్యవసాయం చేయలేక రైతులు, రైతు కూలీలుక ఈ ప్రాంత అభివృద్ధి కోసం, వలసలు నివారించేందుకు జంఝావతి ప్రాజెక్టును పూర్తి చేయాలని కోరారు. ఈ సందర్భంగా కేంద్ర జల శక్తి అభియాన్ బృందానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మరిశర్ల మాలతి కృష్ణమూర్తి నాయుడు, రాష్ట్ర అధ్యక్షులు జాగారపు ఈశ్వర ప్రసాద్ ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి, జంఝావతి సాధన సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలి

### అటవీ శాఖ రేంజ్ అధికారి కే.శ్రీనివాసరావు, డిప్యూటీ రేంజ్ అధికారి సత్యనారాయణ

విశాలాంధ్ర - కొయ్యూరు : పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని కృష్ణ దేవి పేట అటవీశాఖ రేంజ్ అధికారి కే శ్రీనివాసరావు, సర్పంచ్ సెగ్గే నూకాలమ్మ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం కార్యక్రమంలో భాగంగా కొయ్యూరు మండలం పి మాకవరం బాలికల ఆశ్రమ పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రేంజర్ శ్రీనివాసరావు, సర్పంచ్ నూకాలమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కోటి మొక్కలు నాటాలని పిలుపునివ్వడంతో రాష్ట్రవ్యాప్తంగా పండుగలా ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటి పరిరక్షణకు కృషి చేసినప్పుడే వాతావరణం సమతుల్యం లో ఉంటుందని మానవ మనుగడకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు. దీనిలో భాగంగా ప్రతి ఒక్కరు ఇంటి ఆవరణలోనూ పరిసరాల్లో ప్రభుత్వ కార్యాలయం వద్ద విరివిగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. అటవీ శాఖ నుండి ఎన్ని మొక్కలు కావాలన్నా పంపిణీ చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని రేంజర్ శ్రీనివాస్ తెలిపారు. ముందుగా స్థానిక సర్పంచ్ నూకాలమ్మ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవేశ్వరరావు వివిధ మొక్కలు పాఠశాల ప్రాంగణంలో నాటారు. అనంతరం మొక్కలు ఆవశ్యకపై ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారి సత్యనారాయణ, గార్డులు ఎరుకులమ్మ, గణపతి, టిడిపి తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి లోతా భీమరాజు, తదితరులు పాల్గొన్నారు

పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలి

అటవీ శాఖ రేంజ్ అధికారి కే.శ్రీనివాసరావు, డిప్యూటీ రేంజ్ అధికారి వి.సత్యనారాయణ
పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని కృష్ణ దేవి పేట అటవీశాఖ రేంజ్ అధికారి కే శ్రీనివాస రావు, సర్పంచ్ సెగ్గే నూకాలమ్మ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం కార్య క్రమంలో భాగంగా కొయ్యూరు మండలం పి.మాకవరం బాలికల ఆశ్రమ పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రేంజర్ శ్రీనివాసరావు, సర్పంచ్ నూకాలమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కోటి మొక్కలు నాటాలని పిలుపునివ్వడంతో రాష్ట్రవ్యాప్తంగా పండుగలా ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటి పరిరక్షణకు కృషి చేసినప్పుడే వాతావరణం సమతుల్యం లో ఉంటుందని మానవ మనుగడకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు. దీనిలో భాగంగా ప్రతి ఒక్కరు ఇంటి ఆవరణలోనూ పరిసరాల్లో ప్రభుత్వ కార్యాలయం వద్ద విరివిగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. అటవీ శాఖ నుండి ఎన్ని మొక్కలు కావాలన్నా పంపిణీ చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని రేంజర్ శ్రీనివాస్ తెలిపారు. ముందుగా స్థానిక సర్పంచ్ నూకాలమ్మ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవేశ్వరరావు వివిధ మొక్కలు పాఠశాల ప్రాంగణంలో నాటారు. అనంతరం మొక్కలు ఆవశ్యకపై ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారి సత్యనారాయణ, గార్డులు ఎరుకులమ్మ, గణపతి, టిడిపి తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి లోతా భీమరాజు, తదితరులు పాల్గొన్నారు.

## రహదారి నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలోని శ్రీరామగిరి గ్రామ పంచాయతీ శ్రీరామగిరి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా 10 లక్షల రూపాయలతో మంజూరు అయిన రోడ్డు నిర్మాణానికి పంచాయతీ సర్పంచ్ పులి సంతోష్ కుమార్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ పూసం.రవివర్మ,విసా కమిటీ కార్యదర్శి కారం. రాముడు, గ్రామస్తులు గుండిపూడి. లక్ష్మణరావు, కమ్మచిచ్చు. సత్య నారాయణ,. రాజేశ్వరి కమ్మచిచ్చు. చిన్న వెంకటయ్య, ఎన్ బాలాజీ అయినాల గోపి సోడి.శ్రీను తోడం.వెంకటేష్, మధుబాబు, తదితరులు పాల్గొన్నారు.

## కళాజాత ద్వారా పర్యావరణంపై అవగాహన

విశాలాంధ్ర - దుంబ్రిగుడ : ప్రపంచ పర్యావరణ పరిరక్షణ లో భాగంగా మండలంలోని అరకు పైనరీ లో గురువారం ప్రపంచ పర్యావరణ పరిరక్షణ మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో కళాజాత బృందం పర్యావరణ పరిరక్షణపై, మొక్కలు నాటడం, ప్లాస్టిక్ వ్యర్థాలను తగ్గించడం, నీటిని ఆద చేయడం, వాయు కాలుష్యాన్ని తగ్గించడం, వంటి అంశాలపై కళా జాత ద్వారా అవగాహన పరిచారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నివారణపై ప్లాకార్డులతో అవగాహన

విశాలాంధ్ర - దుంబ్రిగుడ : ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని అరకు పై నరిలో గురువారం అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ పరిరక్షణ మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వాడకంపై, ప్లాస్టిక్ నివారణపై, ప్లాస్టిక్ వ్యర్థాలపై వాటి వల్ల జరిగే అనర్థాలపై ప్లాకార్డు ద్వారా అవగాహన కల్పించారు.

## అరకు పైనరీలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

విశాలాంధ్ర - అరకులోయ : అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయలోని అటవీ శాఖకు చెందిన పైనరీలో డిఎఫ్ఓ సందీప్ నేతృత్వంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం మరియు వన మహోత్సవం కార్యక్రమం ఘనంగా జరిగింది. ముందుగా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, తెలుగుదేశం పార్టీ అరకులోయ నియోజక వర్గం ఇన్చార్జి సియ్యారి దొన్నుదొరతో కలిసి కార్యక్రమం జరిగిన ప్రాంగ ణంలో మొక్క నాటి ప్రజలందరూ విరివిగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ పర్యావరణాన్ని ప్రతి ఒక్కరు కాపాడాలనిబి, ప్లాస్టిక్ పెనుభూతాన్ని తరిమి వెయ్యాలన్నారు. ప్రతి ఏడాది జూన్ 5వ తారీఖున జరుపుకునే ప్రపంచ పర్యావరణ దినోత్సవంతో పాటు వన మహోత్సవం కార్యక్రమమును కూడా కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించడం ఎంతో మంచి శుభ పరిమాణం అన్నారు. రాష్ట్రం లో కోటి మొక్కలు నాటాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించారని, దీని లో భాగంగా అల్లూరి జిల్లాలో 3 లక్షల 45 వేల మొక్కలను నాటే ఎందుకు లక్ష్యంగా పెట్టుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. మొక్కలు నాటడం పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. అదే సమయంలో రాబోయే సీజన్ కు ముందే ప్లాస్టిక్ నిషే ధాన్ని పూర్తిస్థాయి లో నిర్మూలించాల్సి ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతను ఆయన స్పష్టం చేశారు. వాతావరణం కలుషితం అవ్వకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరు మొక్కలు నాటి స్వేచ్ఛమైన గాలితో పాటు, ఆరోగ్యానికి ఉండేందుకు వీలుగా ఉంటుందన్నారు. మొక్కలు నాటడం వలన వాతావరణంలో మార్పులు వచ్చి వర్షపాతాలు నమోదు అయ్యే అవకాశాలు ఉంటుందని తద్వారా పంటలు సాగు చేసే రైతులకు మంచి అవకాశాలు ఉంటుందన్నారు. కాగా అంతకుముందు అరకు ఎమ్మెల్యే రేగం మత్స్య లింగం వైసీపీ శ్రేణులతో కలిసి పైనరిలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సబ్ డిఎఫ్వో, అరకు రేంజ్ అధికారి శ్రీనివాసరావు, ధూమ పీడీ విజయ సాగర్, టిడిపి దొమ్మరిగూడ మండల అధ్యక్షుడు కిల్లో ఆనంద్, అరకులోయ మండల అధ్యక్షుడు మహాదేవ్, పెద్దలలబుడు సర్పంచ్ పెట్టేలి దాసు బాబు, డంబ్రిగుడఎంపీపీ ఈశ్వరి, జెడ్పిటిసి జానకమ్మ, ఎంపిటిసి లలిత, సర్పంచ్ కొమ్ములు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొక్కలు నాటేందుకు ప్రతి ఒక్కరూ కంకణబద్దులు కావాలి

### ఏపీడీ సీతయ్య, జెడ్పిటిసి బాలయ్య

విశాలాంధ్ర - చింతపల్లి : స్వచ్ఛ హరితాంధ్ర సాధన కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటేందుకు కంకణబద్దులు కావాలని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీడి లాలం సీతయ్య, జడ్పిటిసి సభ్యుదు పోతురాజు బాలయ్యలు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్థానిక ఎంపీడీవో యూ విఎస్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వన మహోత్సవం కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారు మాట్లాడుతూ పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అనే సూక్తిని అనుసరించి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని యజ్ఞంలా ముందుకు తీసుకు వెళ్లాలన్నారు. మొక్కలు నరకడం వలన పర్యావరణం దెబ్బతినడమే గాక ప్రాణికోటికి ప్రకృతి సహజ సిద్ధంగా లభించే ప్రాణవాయువు కరువవు తుందన్నారు. ప్రపంచంలో ఎన్నో ఉపద్రవాలు వచ్చినప్పటికీ, పచ్చదనం ఉన్నచోట స్వచ్ఛమైన ప్రాణవాయువు అందడం వలన వచ్చిన ఉపద్రవాలన్నీ ఈ ప్రాంత ప్రజలపై అంతగా ప్రభావం చూపేవి కావని, ప్రస్తుతం మన్య ప్రాంతంలో వచ్చదనం కరువు అవుతుందని ఈ క్రమంలో ప్రపంచ పర్యాటక దినోత్సవం పురస్కరించుకుని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని యజ్ఞంలా ముందుకు తీసుకువెళ్లడమే గాక నాటిన మొక్కలను సంరక్షించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఈ సందర్భంగా వారు సూచించారు. అనంతరం ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని వనాల సంరక్షణకు కంకణబద్ధులై ఉండాలని ఏపీడి లాలం సీతయ్య ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటీసీ సభ్యురాలు చిందాడ జయలక్ష్మి, ఉప సర్పంచ్ నూరు బాబు, మాజీ వైస్ ఎంపీపీ భూసరి కృష్ణారావు, ఏటిడబ్ల్యూఓ బలిరెడ్డి జయనాగలక్ష్మి, ఎంఈఓ పనసల ప్రసాద్, వెలుగు ఏపీఎం శ్రీనివాసరావు, ఉపాధి హామీ పథకం ఏపీఓ రాజు, తెదేపా మండల అధ్యక్షుడు పూర్ణచంద్రరావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆనందరావు, కూటమి నాయకులు షేక్ ఖాసిం వల్లి, సోమేశ్వరరావు, గణపతి, అర్జున్, అప్పారావు, నూకరత్నం, సచివాలయ ఉద్యోగులు, అధిక సంఖ్యలో డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## నష్టపరిహారం ఇచ్చే వరకూ నేషనల్ హైవే పనులు చేయడానికి వీలు లేదు

విశాలాంధ్ర - జి.మాడుగుల : నేషనల్ హైవే బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని వంజరి గ్రామంలో నిరాశన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు సాగిన ధర్మన్న పడాల్ జాతీయ రహదారుల బాధితుల సంఘం మండల కన్వీనర్ వంజారి సీతారాం నాయుడు మాట్లాడుతూ వంజారిలో 50 కుటుంబాలకు ములకాయ పుట్టులో 40 కుటుంబాలకు కడగడ్డ గ్రామంలో 10 కుటుం బాలకు వరిగెలపాలెం గ్రామం లో 10 కుటుంబాలకు నష్టపరిహారం ఇస్తామని ఇప్పటికీ ఇవ్వలేదు. వీటికి సంబంధించి స్పందనలో కలెక్టర్ గారికి వినతి పత్రం ఇచ్చిన ఉపయోగం లేదు. గతంలో సుమిత్ కుమార్ కలెక్టర్ గారు ఉన్నప్పుడు రెవెన్యూ హార్టికల్చర్ ఫారెస్ట్ అధికారులతో కమిటీ వేసి చర్చించి. యు ఆర్ ఎఫ్ పట్టాలు 1985. సంవత్సరంలో ఇచ్చిన పొజిషన్ సర్టిఫికెట్లు ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలకు ఉన్న వాళ్లకు ఇదివరకు సాగులో ఉన్న వాళ్లకు నష్టపరిహారం ఇస్తామని. జీపిఎస్ సర్వే చేసి తర్వాత రోడ్ పార్మేషన్ చేసి ఇప్పటికీ 2 సంవత్సరాలు అయినా కూడా ఇప్పటికి నష్ట పరిహారం ఇవ్వకపోవడం చాలా బాధాకరం. ఈ రెండు సంవత్సరాలు వరి కాఫీ మిర్యాలు మామిడి తోటల ఆదాయం లక్షలలో నష్టపోయామని ఎన్నిసార్లు చెప్పినా పై అధికారులు స్పందించకపోవడం వలన తప్పని పరిస్థితిలో మా సాగు భూములలో హైవే పనులు చేయవడానికి వీల్లేదని పనులు నిలుపుదల చేయడం జరిగింది. ఇప్పటికైనా అధికారులు కలెక్టర్ గారు చొరవ తీసుకొని మాకు నష్ట పరిహారం ఇచ్చేవరకు మా సాగు భూములలో గ్రామాల్లో రోడ్డు పనులు చేయకుండా అడ్డుకుంటామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం. అలాగే మా గ్రామాల్లో పంట కాలువలు కప్పేసి నాలుగు బోర్లు కప్పేసి ఇప్పటికీ బోర్లు పంట కాలువలు తీయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. వెంటనే వంట కాలువలు బోర్లు తీయాలని డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జాతీయ రహదారుల బాతుల సంఘం మండల కోకన్వీనర్ వంజరి శ్రీను వంజరి చిరంజీవినాయుడు వంజరి రామ్మూర్తి నాయుడు జర్తా బాబురావు వంజరి వెంకటలక్ష్మి వంజరి కనకాలమ్మ వంజరి భారతమ్మ కళ్యాణం బాలయ్య చిన్నయ్య మఠ్రి హరి కిల్లో భాస్కర్ పాల్గొన్నారు.

## ఆరోగ్యానికి యోగ కీలకం : సుధారాణి

**విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ :** ప్రాచీన విద్యలో ఒకటైన యోగా అభ్యసించడం మూలంగా ప్రతి ఒక్కరికి సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ,యోగాసనాల వల్ల శరీరంలోని నాడులు ఉత్తేజించ బడతాయని డిఆర్డిఏ వీడీ ఎం.సుధారాణి అన్నారు. గురువారం కార్యాలయ సిబ్బందికు ఏపిఎం సిసి వివోఏలకు యోగ పై అవగాహన కల్పిస్తు ఆసనాలను అభ్యసించారు. యోగాలో ఒక్కొక్క ఆసరానికి ఒక్క గొప్పతనం ఉందని ఎటువంటి రోగాలు రాకుండా శరీరం ఉత్తేజంగా ఉండేందుకు యోగ ఎంతో దోహదపడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు యోగాంధ్ర కార్య క్రమం నిర్వహించడం, అందులో పాల్గొని ప్రజలతో పాటు ప్రభుత్వ ఉద్యోగులు యోగ పై అవగాహన పెంపొందించుకోవడం హర్షించదగ్గ విషయం అన్నారు. శరీరంలోని నాడులు ఉత్తేదించబడడంతో పాటు, ఆక్సిజన్ శాతం అధికమవుతుందని దీని మూలంగా రోగాలు బారిన పడే అవకాశం తగ్గుతుందని తెలిపారు. అనంతరం యోగా శిక్షకుల ద్వారా యోగాసనాలు వేసి అందరిని అబ్బురు పరిచారు.

## మొక్కలు నాటుదాం, పర్యావరణం కాపాడుదాం : రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

**విశాలాంధ్ర - అనంతగిరి :** ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం కార్యక్రమంలో భాగంగా అనంతగిరి మండలం చిలకలగెడ్డ పంచాయతీ లో ఫారెస్ట్ అధికారుల ఆధ్వర్యంలో రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొని మొక్కలు నాటారు అనంతరం రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు, జిల్లాలో మూడు లక్షల నాటాలని కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. మానవుడు తన స్వార్థ ప్రయోజనాల కోసం ప్రకృతి వనరులను విచక్షణారహితంగా వాడుకోవడం వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతోందన్నారు. మనం చేసే పనులే మన ఆరోగ్యాన్ని సూచిస్తా యన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ ముఖ్య లక్ష్యం పర్యావరణ పరిరక్షణ, కాలుష్యం తగ్గింపు, సుస్థిర జీవనంపై ప్రజలలో అవగాహన కల్పించడమన్నారు. కాలుష్యం (గాలి, నీరు, భూమి), వాతావరణ మార్పులు (గ్లోబల్ వార్మింగ్), అడవుల నరికివేత, నీటి కొరత వంటి అనేక సమస్యలు జీవరాశి మనుగడకు ముప్పుగా పరిణమిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ దినోత్సవం పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను గుర్తు చేస్తోందని, ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం కేవలం ఒక రోజు వేడుక కాదు, ఇది పర్యావరణం పట్ల మన బాధ్యతను నిరంతరం గుర్తు చేసే ఒక ముఖ్యమైన అవకాశమన్నారు. ప్లాస్టిక్ కాలుష్యం మన గ్రహాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తోందని, పర్యావరణ వ్యవస్థలు, శ్రేయస్సు వాతావరణానికి హాని కలిగిస్తుందని, ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల నదులు మూసుకుపోతాయని, సముద్రాన్ని కలుషితం చేస్తాయని, వన్యప్రాణులను ప్రమాదంలో పడేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడానికి ప్రపంచంలోని అన్ని దేశాలు ఒకే మాటపై ఉండాలన్నారు. కాబట్టి ప్రపంచ పర్యావరణ దినోత్సవం నాడు ప్లాస్టిక్ కాలుష్యాన్ని శాశ్వతంగా ఓడిరచడానికి మనమందరం నిబద్ధత కలిగి ఉందామని పిలుపునిచ్చారు. పర్యవరణ పరిరక్షణ కోసం చెట్లు నాటడం, వాటిని సంరక్షించడం, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, పునర్వి నియోగం రీసైక్లింగ్ చేయడం, నీటిని పొదుపుగా వాడటం, విద్యుత్ వినియోగాన్ని తగ్గించడం, ప్రజా రవాణాను ఉపయోగించడం లేదా సైక్లింగ్ చేయడం, వ్యర్థాలను సరిగ్గా పారవేయడం, సేంద్రీయ ఉత్పత్తులను ప్రోత్సహించడం తదితర వాటిని మనం అలవాటు చేసుకోవాలని రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు సుబ్బారావు మాజీ మండల అధ్యక్షులు బుజ్జిబాబు మాజీ ప్రధాన కార్యదర్శి ఆనందరావు మండల ప్రధాన కార్యదర్శి భీమరాజు ఉపాధ్యక్షుడు జగన్ క్లస్టర్ ఇంచార్జ్ నిర్మల యూనిట్ ఇంచార్జి లక్ష్మణ్ సుందర రావు నరేంద్ర ఎంపీటీసీ మిథుల టీడీపీ నాయకులు సన్నీ బాబు తిరుపతిరావు వెంకటి తదితరులు ఉన్నారు.

## భావితరాలకు మొక్కలు ఆధారం

### అటవీ శాఖ రేంజర్ రామ్ నరేష్

**విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ :** భావితరాల వారికి మంచి ఆరోగ్యాన్ని అందిం చాలంటే అందుకుగాను మొక్కలు పెంపకమే ఆధార మని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా వారి వారి పేరుపై మొక్కలను నాటాలని, వాటిని సంరక్షించాలని బి.రామ్ నరేష్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం లో భాగంగా గురువారం రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని సీతంపేట, కొత్తవలస, పెదకొండ పరిసర ప్రాంతాల్లో గల అటవీ భూముల్లో సుమారు 20వేల మొక్కలను నాటి వాటి చుట్టూ కంచె ఏర్పాటు చేసినట్లు రేంజర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భావితరాలకు సమృద్ధిగా (ఆక్సిజన్) ప్రాణవాయువు అందాలంటే అది ఒక్క మొక్కల వల్లే సాధ్యమని అలాగే పచ్చదనంతో మంచి ఆరోగ్యాన్ని సాధించగలమని పిలుపునిచ్చారు. పచ్చని చెట్టు ప్రగతికి మెట్టు అన్నది అక్షర సత్యం అని ప్రస్తుతం అటవీ సంపద పెంపొందించేందుకు శాఖ పరంగా మొక్కలు నాటుతు న్నమని ప్రజలు కూడా స్వచ్ఛందంగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓంశాంతి బ్రహ్మ కుమారులతో పాటు, ఎన్జీవోలు, విశ్రాంతి ఉద్యోగులు పాల్గొని ఎస్ఎన్ఎం పార్కులో స్వచ్ఛ ందంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ బీట్ ఆఫీసర్లతో, పాటు గార్డులు సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## డిజిటల్ అసిస్టెంట్‌కు అభినందనలు

**విశాలాంధ్ర - జీకే వీధి :** ప్రమా దానికి గురై చికిత్స అనంతరం ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్న పాంగి సోమరాజును, కుటుంబ సభ్యుల్లో ఇద్దరికీ రేషన్ పెండింగ్ ఉండ దంతో సచివాలయానికి రాలేని పరిస్థితిలో ఉండడంతో మానవత దృక్పథంతో గుర్రాల గొంది గ్రామానికి ఉపసర్పంచ్ సోమేశ్ కుమార్ తోపాటు డిజిటల్ అసిస్టెంట్ చిన్నారావు ఇంటికి వెళ్లి రేషన్ ఈ కేవైసీ చేయడం జరిగింది. గుర్రాల గొంది గ్రామానికి రహదారి లేకపోవడం, బిఎస్ఎన్ఎల్ టవర్ ఉన్నప్పటికీ సిగ్నల్స్ లేకపోవడంతో ప్రమాదానికి గురైన సోమరాజు నడవలేని స్థితిలో ఉన్న అతన్ని డోలి మూతతో కొండపైకి తీసుకువెళ్లి ఈ కేవైసీ తంబు వేయించడం జరిగిందన్నారు. డిజిటల్ అసిస్టెంట్ చిన్నారావు గ్రామానికి వచ్చి అంకితభావంతో విధులు నిర్వహించినందుకు ఉప సర్పంచ్ సోమేశ్ కుమార్ గ్రామస్తులు ఆయనను అభినందించారు.

## అంగన్వాడి కార్యకర్తలకు మెమోలు జారీ

### విశాలాంధ్ర కథనానికి స్పందన

**విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ :** విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా ఉంటూ, కేంద్రాల్లోని చిన్నారులకు పౌష్టికాహారం అందించకుండా మొండిగా ఉన్నటువంటి కార్యకర్తల నిర్లక్ష్యంపై ఇటీవల క్షేత్రస్థాయిలో విచారణ జరిపి పార్వతీపురం ప్రాజెక్ట్ సిడిపిఓ శ్రీనివాసరావు మెమోలు జారీ చేశారు. మండలంలోని ఎమ్మార్ నగరం, యోగి రెడ్డి వలస అంగన్వాడి కేంద్రాల పనితీరుపై ""అమ్మ బిఆకలి ""అన్న కథ నం ఇటీవల విశాలాంధ్రలో ప్రచురించిన సంగతి పాఠకులకు తెలిసిందే. దీనిపై స్పందించిన పిడి కనకదుర్గ శాఖ పరంగా చర్యలు తీసుకోవాలని సిడిపిఓ కు సూచించడంతో ఆయన విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా ఉన్న ఇద్దరు కార్యకర్తలకు మెమోలు జారీ చేసినట్లు సూపర్వైజర్ బంగారమ్మ తెలిపారు. గురువారం కార్యకర్తలు కార్యాల యానికి హాజరై వారి యొక్క వివరణను ఉన్నతాధికారులకు వివరించినట్లు సమాచారం.

## ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం కార్యక్రమం

**విశాలాంధ్ర - జీకే విధి :** ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో భాగంగా పాడేరు ఐటీడీఏ హార్టికల్చర్ డిపార్ట్మెంట్ లైజన్ వర్కర్స్ సిబ్బంది, కూటమి నాయకులు ఆధ్వర్యంలో కొత్తపాలెం గ్రామంలో కాఫీ మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం, అలాగే మండల తాసిల్దార్ టి రామకృష్ణ ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది, విఆర్ఓలు, రెవెన్యూ కార్యాలయం ప్రాంగణంలో మొక్కలు నాటడం జరిగింది. అనంతరం ఎంపీడీవో ఉమామహేశ్వరరావు ఐసిడిఎస్ సిడిపిఓ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో ఐసిడిఎస్ ప్రాంగణంలో అంగన్వాడి కార్యకర్తలు మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోయన కుమారి, సర్పంచ్ కె సుభద్ర, వి.అరుణకుమార్, తాసిల్దార్ టి రామకృష్ణ, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, ఐసిడిఎస్ సిడిపిఓ లక్ష్మీదేవి, డిప్యూటీ తాసిల్దార్ సీతారాం, దుమంతి సత్యనారాయణ, ఆర్ఐ మహాదేవ్, ఈఓఆర్‌తడి పాపారావు, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి పోత్తూరు కొండలరావు, జనసేన నాయకులు వనపల ఈశ్వరరావు,లోత గంగరాజు, కాగి అశోక్ కుమార్, వెలమ రాజారావు, భూపతి, ఈశ్వరరావు, బోండ్ల చిరంజీవి, వైస్ సర్పంచు రాంబాబు, ఎంపీడీవో, రెవెన్యూ, ఐసిడిఎస్, ఫారెస్ట్, హార్టికల్చర్స్ డిపార్ట్మెంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరు మొక్కను నాటి పెంచండి



**విశాలాంధ్ర - పార్వతీపురం :** పర్యావరణం పరిరక్షణ మనందరి సామాజిక బాధ్యతగా గుర్తించి ప్రతి ఒక్కరు మొక్కను నాటి పెంచండని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర తెలిపారు. నియోజకవర్గంలోని మూడు మండలాల్లో మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కోటి మొక్కల నాటే కార్యక్రమాన్ని ఉద్యమంగా చేపట్టారని, ప్రతి ఒక్కరు దీనిలో భాగస్వామ్యం కావాలన్నారు. దీనివలన రాష్ట్రంలో మంచి జరుగుతుందని, ఆరోగ్యం పెరుగుతుందన్నారు. మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, సామాజిక సంస్థలు, నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, సామాజిక స్పృహ కలిగిన ప్రతి ఒక్కరు మొక్కలు నాటే కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలన్నారు. దీంతో పాటు ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నెలరోజుల పాటు నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో కూడా పాల్గొనాలన్నారు. ఈనెల 21న విశాఖపట్నంలో యోగాంధ్ర కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల ఆధ్వర్యంలో జరుగునుందని, రెండు లక్షల మందితో ఒకేదపా యోగా చేయడం జరుగుతుందన్నారు. యోగాంధ్ర కార్యక్రమం వలన కూడా మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి మంచి వరమన్నారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని, యోగాఆంధ్ర కార్యక్రమాన్ని ఎన్డీఏ నాయకులు విజయవంతం చేయాలన్నారు.

## రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు : ఎమ్మెల్యే విజయ్ చంద్ర

**విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ :** ఖరీఫ్ సీజన్‌కు రైతులకు అవసరమైన నాణ్యమైన విత్తనాలను సకాలంలో అందించే వ్యవసాయ రంగాన్ని అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్నామని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. మండలంలోని గంగాపురం గ్రామంలో గురువారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవసరమైన విత్తనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం ప్రాజెక్టులను మూలన పడేసిందని, వ్యవసాయ రంగాన్ని తిరోగమనంలోకి తీసుకువెళ్లిందని ఆరోపించారు. రైతు భరోసా కేంద్రాలను అట్టహాసంగా నిర్మించినప్పటికీ అందుకు సంబంధించి బిల్లులు ఇవ్వలేకపోయిందని అలాగే నాణ్యమైన విత్తనాలను ఎరువులను అందించడంలో సైకో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రజల యొక్క అధికారిక పంట వరి, అటువంటి వరి రైతులను ఆదుకోవడంలో గత ప్రభుత్వం చేసిన విధానాలు దేశానికే విడ్డూరంగా ఉన్నాయని ఆక్షేపించారు. నైరుతి ప్రవేశించక ముందే రాష్ట్ర ప్రజలకు ముఖ్యంగా అన్నదాతలకు అవసరమైన వరి విత్తనాలను కూటమి ప్రభుత్వం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉంచిందని, అవసరమైన విత్తనాలను రైతులు ఆయా సచివాలయాలకు వెళ్లి కొనుగోలు చేసుకోవచ్చని తెలిపారు. అలాగే విత్తనాల కొరతతో పాటు ఎరువుల కొరత లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని రైతులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏవోతో పాటు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమం

**విశాలాంధ్ర - సీతానగరం :** పర్యావరణటీ వరిరక్షణ మనందరి బాధ్యతని ప్రతి ఒక్కరు మొక్కలునాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు జిల్లా ప్రసన్నలక్ష్మి తెలిపారు. గురువారం నాడు అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పాఠశాలలోమొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా జనాభా పెరుగుదలతో అడవులు అంతరించి పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని, భవిష్యత్ తరాల కోసం చెట్లను పెంచి పర్యావరణాన్ని పెంపొందించు కోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలిపారు. మొక్కలు నాటడం, వాటిని పెంచడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధి కారులు సూరి దేముడు, వెంకటరమణలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సీతంపేట ఏరియా హాస్పిటల్‌లో విస్తృత పరిశీలన

### జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

**విశాలాంధ్ర - సీతంపేట :** స్థానిక ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్. ఏరియా హాస్పిటల్ లో అన్ని వైద్య విభాగాలును పరిశీలించి హాస్పిటల్ అందిస్తున్న వైద్య సేవలను, వైద్యాధి కారులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి యశ్వంత్ కుమార్ రెడ్డి, ఏరియా హాస్పిటల్ సూపరింటెంట్ బి.శ్రీనివాసరావు, చిన్నపిల్లల వైద్య అధికారి మనోజ్ కుమార్, కంటి వైద్యలు రేఖా, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అన్ని పంచాయతీలు మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహణ

**విశాలాంధ్ర - సీతానగరం :** మండలంలోని 35 గ్రామ పంచాయతీలో మొక్కలునాటే కార్యక్రమాన్ని గురువారం నాడు చేపట్టినట్లు డిప్యూటీ ఎంపీడీవో కుమార్ వర్మ తెలిపారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం సూచనలు మేరకు జిల్లా అధికారుల ఆదేశాల మేరకు పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించడం అందరు బాధ్యతని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ఆంధ్రపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు. అంటిపేట, సూరంపేట గ్రామపంచాయతీలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పంచాయతీ కార్యదర్శి మురళీకృష్ణ తెలిపారు.

## వేయి మొక్కలను నాటిన శ్రీశ్రీనివాస పామాయిల్ యాజమాన్యం




**విశాలాంధ్ర - సీతానగరం :** మండలంలోని బగ్గందొర వలస కూడలిలోఉన్న శ్రీశ్రీనివాస పామ్ ఆయిల్ మిల్లు సహకారంతో బ్లలకృష్ణాపురం గ్రామంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా వన మహోత్సవ కార్యక్రమంను నిర్వహించారు. దీనిలో పామ్ ఆయిల్ మిల్లు అందజేసిన 1011 పామ్ ఆయిల్ మొక్కలను హార్టికల్చర్ డిపార్ట్మెంట్ , అటవీశాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతులు సమక్షములో నాటించడం జరిగింది. ప్రభుత్వం పామాయిల్ మొక్కలకు 100 శాతం సబ్సిడీను అందచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, పామాయిల్ కంపెనీ ఉద్యోగులు, రైతులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు చెట్లు పెంచడమే కీలకం

**విశాలాంధ్ర - పాచిపెంట :** ప్రస్తుతం పర్యా వరణంలో అనేక మార్పులు కారణంగా అధిక వర్షాలు లేదా వర్షాభావ పరిస్థితులు ఏర్పడడం భూమి వేడెక్కిపోవడం మంచు పర్వతాలు కరిగిపోవడం వంటివి జరుగుతున్నాయని దీనికి ప్రధాన కారణం గాలి నీరు నేల కాలుష్యం కావడమే అని పాంచాలి సర్పంచ్ గూడ యుగంధర్ అన్నారు .ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక హై స్కూల్ లో వ్యవ సాయ అధికారి తిరుపతిరావు మరియు హెడ్మాస్టర్ ప్రభాకర్ రావులతో కలిసి హైస్కూల్ ఆవరణలో గురువారం మొ క్కలు నాటారు. ఈ సందర్భంగా మాటా డుతూ ప్లాస్టిక్ నిర్మూలన పరిసరాల పరిశుభ్రత సరైన మురుగునీరు సదుపాయాలు కల్పించడంతోపాటు తప్పని సరిగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని పరిరక్షించినప్పుడే కాలుష్య నివారణ సాధ్యపడుతుందని తెలిపారు అనంతరం ఆరోగ్య పరిరక్షణలో యోగా ప్రాముఖ్యతను తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సచివాలయ సిబ్బంది మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గన్నేరుపుట్టు పంచాయతీలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**విశాలాంధ్ర - హుకుంపేట :** మండలం లోని గన్నేరు పుట్టు పంచాయితీలో కాఫీ డిపార్ట్ మెంట్ మరియు గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవంను పురస్కరించుకొని గన్నేరు పుట్టు పంచాయితీ లో మొక్కలు నాటే కార్యక్రమం వైస్ ఎంపీపీ ఎస్ కొండలరావు, స్థానిక సర్పంచ్ ఎస్ కృష్ణా రావులతో కలిసి చేపట్టారు.ఈ సంద ర్భంగా వైస్ ఎంపీపీ మాట్లాడుతూ ప్రపంచంలో పర్యా వరణం కాపాడంలో భాగంగా ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపు నిచ్చారు. ప్రపంచం పర్యా వరణ దినోత్సవం సంద ర్భంగా గన్నేరు పుట్టు పంచాయితీ లో మొక్కాలు నాటారు. 1972 సంవత్సరం నుండి ఐక్య రాజ్య సమితి ఆధ్వర్యంలో ప్రపంచ వ్యాప్తంగా పర్యావరణ దినోత్సవం నిర్వహిస్తున్నారని ఆయన తెలిపా రు. పర్యా వరణాన్ని కాపాడుకుం దాం, భవిష్యత్ ను రక్షించు కుందా మని, ఆయన అన్నారు. వాతావ రణ మార్పులు, కాలుష్యం, గ్లోబల్ వార్మింగ్ నుంచి, భూమినీ కాపాడేం దుకు చెట్లు నాటడం, నీటిని ఆదా చేయడం, ప్లాస్టిక్ వాడకం తగ్గించ డమే సరైన మార్గం అని అన్నారు, గ్రామాలలో చిన్న చిన్న చర్యలతో పెద్ద మార్పు సాధ్యమవు తుందనీ, మన భూమిని కాపాడే భాధ్యత ప్రతీ ఒక్కరి పై ఉంది ఉందని ఆయన అన్నారు.ఈ సందర్భంగా ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి పచ్చ ధనాని పెంచాలని ఆయన కోరారు.మన భవిష్యత్తే కాదు. ముందు తరాల వారి భవిష్యత్ మన చేతుల్లోనే ఉందన్నారు. ఈ కార్యక్రమం లో ఐటీడీఏ కాఫీ డిపార్ట్ మెంట్, హార్టికల్చర్ ఆఫీసర్ కే వాణి, లైజన్ వర్కర్ లు,చిన్నా రావు,సీదరి భీమన్న,నైని మత్స్య రాజు,మజ్జి కొండలరావు, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహా మీ పథకంఫీల్డ్ అసిస్టెంట్ లు మజ్జి అప్పారావు, పాంగి జోగన్న, వైస్ సర్పంచ్ మజ్జి మత్స్య రాజు, వార్డు మెంబర్‌లు జన్ని విజయ్ కుమార్, పార్వతమ్మ,వీసా కార్యదర్శి వెంక టరావు, కర్రన్న పాల్గొన్నారు.

## పర్యాటకం మరింత పరిడవిల్లేలా కృషి చేద్దాం

**విశాలాంధ్ర - చింతపల్లి :** ఆంధ్ర కశ్మీర్ లంబసింగి ప్రాంతంలో పర్యాటకం మరింత పరిడ విల్లేలా హరిత రిసార్ట్ చుట్టూ మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నామని స్థానిక పర్యాటక శాఖ మేనేజర్ సూరెడ్డి అప్పలనాయుడు అన్నారు. ప్రపంచ పర్యావరణం దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహా పర్యాటక శాఖ ఉన్నత అధికారుల ఆదేశాలు మేరకు లమ్మసింగి పర్యాటక శాఖ రిసార్ట్ వద్ద విశాఖపట్నం రీజనల్ డైరెక్టర్, డివిజనల్ మేనేజర్ జగదీష్ సమక్షంలో పర్యాటక శాఖ ఉద్యోగులు వివిధ రకాల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాది కూడా ఈ పర్యాటక శాఖ ఉద్యోగులు 500 మొక్కలు నాటడం జరిగిందని. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నేడు 100 మొక్కలు నాటడం జరిగిందని, మరిన్ని మొక్కలు నాటేందుకు కృషి చేస్తున్నామని, పర్యాటక ప్రాంతంగా లంబసింగి తోపాటు చుట్టుపక్కల ప్రాంతాలను శీతల వాతావరణానికి ప్రతీక గా తయారు చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటేందుకు శ్రద్ధ వహించాలని, మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించుకునేందుకు నడుం బిగించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హరిత రిసార్ట్ పర్యాటక ఉద్యోగులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజల తీర్పును గౌరవించాలి

### జి.మాడుగుల యూనిట్ ఇంచార్జ్ మత్స్యరాస నారాయణరాజు

**విశాలాంధ్ర - జి.మాడుగుల :** రాష్ట్రంలో ప్రజలు గత వైసిపి ప్రభుత్వం అరాచక పరిపాలన, అవినీతి పరిపాలన, అప్పుల పరిపాలన వంటి ఎన్నో రకాల విధ్వంస పరిపాలనను దృష్టిలో పెట్టుకొని 151 ఎమ్మెల్యే స్థానాలు గెలిపించిన అదే ప్రజలు వైకాపా ప్రభుత్వానికి 11 స్థానాలకు పరిమితం చేయటం స్పష్టంగా కనిపిస్తున్న ప్రజా తీర్పు ఈ తీర్పును జీర్ణించుకోలేని వైసీపీ ప్రభుత్వం నేడు వెన్నుపోటు దినంగా ప్రకటించడం చాలా హాస్యాస్పదంగా ఉందన్నారు. నేడు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం ధ్యేయంగా పనిచేస్తుంది. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టగానే ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను రద్దుచేసి రాష్ట్రాన్ని కాపాడింది. ప్రతి సంవత్సరం డీఎస్సీ ప్రకటిస్తామని చెప్పి ఒక్క డీఎస్సీ తీయకుండా నిరుద్యోగులను వైసిపి తీవ్రంగా మోసం చేసింది. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే మెగా డీఎస్సీతో నిరుద్యోగ ఉపాధ్యాయుల కల నెరవేర్చనుంది. అసెంబ్లీ సాక్షిగా ఎన్నో రకాల రాజ్యాంగ విరుద్ధ కార్యక్రమాలు చేస్తూ, ప్రజల గోడు వినకుండా అమరావతి రాజధానిపై మూడుముక్కలాట చిత్రీకరించటం, వివేకానంద గారి గొడ్డలి వేటును గుండెపోటుగా చిత్రీకరించటం, కోడి కత్తి మాదిరిగా వీక్క రాయితో దెబ్బ సృష్టించుకుని మళ్ళీ ప్రభుత్వాన్ని నిర్మించాలని చూసిన, 5 సంవత్సరాల పరిపాలన విధ్వంసానికి విసుగు చెందిన ప్రజలు ఉమ్మడిగా ఏకమై ఓటర్ నమోదు ద్వారా జరిగిన ఎన్నికల్లో జూన్ 4 ప్రజా తీర్పు దినంగా ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో నిలిచిందన్నారు.

## ప్రకృతి పరిరక్షణతోనే మానవ మనుగడ



**విశాలాంధ్ర - కొయ్యూరు :** ప్రకృతి పరిరక్షణ మానవ బాధ్యతని విరివిగా మొక్కలు నాటి వాటి నీ సంరక్షిస్తేనే భవిష్యత్తు తరాలకు మనుగడ ఉంటుందని టిడిపి మండల ప్రధాన కార్యదర్శి తోటా దొరబాబు, టిడిపి నాయకులు ఆమూరు రాజబాబు అన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వనమహోత్సవం సందర్భంగా కోటి మొక్కలు నాటాలని పిలుపునివ్వడంతో గురువారం జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవం సంద ర్భంగా కొయ్యూరు, బట్ట పనుకుల పంచాయతీల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్వం పట్టణాలు నగరాల్లో మాత్రమే ఉన్న పర్యావరణ కాలుష్యం నేడు పల్లె పల్లెకు సైతం విస్తరించిందని అన్నారు ఆధునికత వంటి అంశాలు ప్రకృతిని ధ్వంసం చేసే విధంగా మానవాళి ప్రవర్తన ఉండరాదని పిలుపునిచ్చారు. ప్రతి మనిషికి ఆధార్ కార్డు లాగా ప్రతి ఒక్కరికి ఒక మొక్క దాని సంరక్షణ విధానం రావాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు సర్పంచ్ మాకాడ బాలరాజు మేడిపోయిన సత్తిబాబు బూధ రాళ్ల పండు, నేమాని సత్యనారాయణ, పీసా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఆమూరు రంజిత్ కుమార్, గడుతూరిసాయి రమణ, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత : ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర

**విశాలాంధ్ర - బలిజిపేట :** పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం మనందరి బాధ్యత అని, దీనికోసం విరివిగా చెట్లు నాటాలని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర ప్రజలకు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం ఉదయం పార్వతీపురం నియోజకవర్గంలో బలిజిపేట మండలం అరసాడ, సీతానగరం మండలం గాదెలవలన ఆయన మొక్కలు నాటారు. అధికారులు ఎన్డీఏ నాయకులతో కలిసి పలు ప్రాంతాల్లో పర్యటించి పర్యావరణ ఆవశ్యకతను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా జనాభా పెరుగు దలతో అడవులు అంతరించి పర్యావరణ సమతుల్యత దెబ్బ తింటుందని ఆవేదన వెలిబుచ్చారు. భవిష్యత్ తరాల కోసం చెట్లను పెంచి పర్యావరణాన్ని పెంపొందించుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలిపారు. మొక్కలు నాటడం, వాటిని పెంచడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని ఆయన కోరారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణ కోసం పాటుపడుతూ ఉందని, ఈ ఏడాది కోటి మొక్కలు నాటడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంకల్పించారని ఎమ్మెల్యే విజయ చంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**విశాలాంధ్ర - వి.ఆర్.పురం :** సీతారామ జిల్లా మండల కేంద్రంలోని రేఖ పల్లిలో నీ అటవీ క్షేత్రాధికారి (ఎఫ్ఆర్ఓ), ఎస్ రామకృష్ణ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ సంద ర్భంగా గురువారం అట వి క్షేత్ర కార్యాలయం లో వనమహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వ హించారు. అలాగే బూర్గువాడ సెక్షన్ పి.నాగమణి, విఆర్‌పురం సెక్షన్ పి.ధర్మయ్య, జీడిగుప్ప సెక్షన్ శ్రీనివాస్ రెడ్డి తుమ్మిలేరు సెక్షన్ చుక్కయ్య వారి సెక్షన్లలో వనమహోత్సవం కార్యక్రమంలో మొత్తం 5000 మొక్కలు నాటడం జరిగిందని ఎఫ్ ఆర్ ఓ రామకృష్ణ తెలియజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఒక మొక్కను తప్పనిసరిగా నాటవలసిందిగా తెలియజేశారు మొక్కలు నాటడం వల్ల మన ప్రాణవాయువుని భవిష్యత్తులో ఇబ్బందులు పడకుండా కాపాడుకోవచ్చని భావి తరాలకు ప్రాణవాయువును అందించవచ్చని మన వాతావరణాన్ని మనమే పరిరక్షించుకోవాలని, పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత అని అన్నారు విఆర్ఓ పి ధర్మయ్య బిఓ ఎస్.రమేష్ ఫారెస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఘనంగా ముడుపుల పూజలు

**విశాలాంధ్ర - సీతానగరం :** మండలకేంద్రంలోని సువర్ణముఖినది ప్రక్కనేగల శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో గురువారం జరిగిన ముడుపుల పూజలలో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి భక్తిశ్రద్ధలతో ముడుపులుపూజలను ఘనంగా నిర్వ హించారు. ఆలయ ప్రధానఅర్చకులు పీసపాటిశ్రీనివాసా చార్యులు, పీసపాటి రామానుజా చార్యులు, టిటిడి పారాయణ కర్త కె .శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో ఈ పూజలను నిర్వహించారు. వేకువ జామునుండే దూరప్రాంతాల నుండి పెద్ద ఎత్తున వాహనాలలో తరలివచ్చి భక్తిశ్రద్ధలతో ముడుపులు పూజలను ఘనంగా నిర్వహించారు. భక్తులు తెచ్చిన పూలతోనే స్వామివారిని ఆలయ అర్చకులు వెంట వెంటనే అలంకరించినతీరు భక్తులను ఎంతగానో ఆకట్టుకోవడం గమనార్హం. భక్తుల గోవింద నామస్మరణతో ఆలయములో నిర్మలమైన మనస్సుతో 27 సార్లు ఆలయం చుట్టూ ముడుపులు పట్టుకొని ప్రద క్షిణలను చేస్తూ స్వామి వారికి పూజలు చేస్తున్నారు. ముడుపుల పూజలలో ఆలయధర్మకర్త చెలికాని వెంకటగోపాలకృష్ణ భారతి దంపతులతో పాటు వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులంతా ముడుపుల పూజలో పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులతో పాటు పవన్ ఆచార్యులు, మురారి, మనోజ్ ఆచార్యులు, కృష్ణ మోహన్ ఆచార్యులు, ప్రసాద్, మురారీ, పవన్ కళ్యాణ్, విహారి, కిరీటి, రఘురాం అర్చకులు దగ్గరుండి పూజలు చేయించడంతో పాటు భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేసారు. మండే ఎండలను సైతం భక్తులు లెక్కచేయక ముడుపుల పూజలో పెద్ద ఎత్తున పాల్గొనడం స్వామివారి నిదర్శనానికి ప్రతీకగా చెప్పవచ్చు.

## ప్లాస్టిక్ నిర్మూలిద్దాం - పర్యావరణాన్ని కాపాడుకుందాం

**విశాలాంధ్ర - సీతంపేట :** ఎన్టీఆర్ అడ్వెంచర్ పార్క్ సమీ పంలో ప్లాస్టిక్ నిర్మూలిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం అనే నినాదంతో జరిగిన పర్యావరణ దినోత్సవ కార్యక్రమంలో పాల్గున్న పాలకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నిమ్మక జయక్రిష్ణ ప్రజలు ప్లాస్టిక్ వాడకం తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలని చెట్లు నాటాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, సీతంపేట ఐటిడిఎ ప్రాజెక్ట్ ఆఫీసర్ యశ్వంత్ కుమార్ రెడ్డి, ఏపీవో చిన్నబాబు వివిధ హెూదాలో ఉన్న ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## కోర్టులో మొక్కలు నాటిన పారా లీగల్ టీం..

**విశాలాంధ్ర - కురుపాం :** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కురుపాం జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్ట్ ఆవరణములో గురువారం లోక్ అదాలత్ సభ్యులు గోటారి వెంకటరావు, పారా లీగల్ వాలంటీర్ అందవరపు కోటేశ్వరరావు మొక్కలు నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ మానవ మనుగుడకు పర్యావరణం పరిరక్షణ అనేది చాలా అవసరం అని పర్యావరణం పరిరక్షణగా ఉండాలంటే ప్రతి ఒక్కరు కూడా బాధ్యతగా తీసుకొని ఒక మొక్కను నాటి వాటిని పెంచి పోషించే బాధ్యత తీసుకోవాలని ఇది భావితరాల భవిష్యత్తుకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులపట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచాలి : ఐటీడీఏ పీఓ అశుతోష్ శ్రీవాస్తవ

**విశాలాంధ్ర - పార్వతీపురం :** పార్వతీపురం ఐటీడిఏ పరిధిలో ఉన్న గిరిజన సంక్షేమ పాఠశాలల్లోని చదివే విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ తెలిపారు. గురువారం గిరిమిత్ర సమావేశ మందిరంలో గిరిజన ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, ఏకలవ్య మోడల్ స్కూల్స్ ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్స్, వసతి గృహ సంక్షేమ అధికారులతో ఆయన సమీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని గిరిజన సంక్షేమ పాఠశాలల్లోకి విద్యార్థుల నమోదు డ్రైవ్ కార్యక్రమాన్ని చేపట్టాలని అన్నారు. పాఠశాల ప్రాంగణాలను శుభ్రపరచడం, తరగతి గదుల నిర్వహణ, చిన్న పాటి మరమ్మతులు చేపట్టడం, అన్ని ఐటీ పరికరాలు సరిగ్గా పనిచేసేలా చూసుకోవడం, నీటి ట్యాంకులను శుభ్రపరచడం వంటి మొదలైన వాటికి సంబంధించి పాఠశాల సంసిద్ధతపై కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని ఆదేశించారు. ఐ ఎఫ్ పి ప్యానెల్లు మరియు ఇతర డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లను సమర్థవంతంగా పనిచేసేలా అందుబాటులోకి తీసుకువచ్చి, వాటిని తప్పనిసరి వినియోగించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అన్ని పాఠశాలల్లో సాఫ్ట్‌వేర్ హార్డ్‌వేర్ పరికరాలను విద్యా కార్యకలాపాలకు సరిగ్గా ఉపయోగించుకోవాలని తేల్చి చెప్పారు. పాము కాటు మరియు ఇతర విషపూరిత కీటకాల నుంచి పిల్లలను రక్షించడానికి చాలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యార్థుల ప్రవేశ సమయంలో ఏఎన్ఎం, జీఎన్ఎం మరియు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమన్వయంతో ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షించడానికి ఈ ఆరోగ్య పరీక్షలను ప్రతి పక్షం రోజులకు ఒకసారి పునరావృతం చేయాలని తెలిపారు. పాఠశాల అధిపతులందరూ విద్యార్థుల ఆరోగ్య కార్డులను నిర్వహించాలని, అనారోగ్యంతో ఉన్న బోర్డింగ్ విద్యార్థులను వారు పూర్తిగా కోలుకునే వరకు లేదా చికిత్స పూర్తి చేసే వరకు ఇంటికి పంపకూడదని స్పష్టం చేశారు. వారికి ప్రత్యేక ఆహారం అందించాలని మరియు సరైన సౌకర్యాలతో కూడిన ప్రత్యేక 'హెల్త్ రూమ్' నిర్వహించాలన్నారు. అనారోగ్యంతో ఉన్న బోర్డింగ్ విద్యార్థుల వివరాలు, అందించిన చికిత్స మరియు ఇచ్చిన మందులను నమోదు చేయడానికి అన్ని పాఠశాలల్లో సిక్ బోర్డింగ్ విద్యార్థుల రిజిస్టర్‌ను నిర్వహించాలని పేర్కొన్నారు. సంబంధిత అధికారులు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులసమన్వయంతో విద్యార్థులకు సికిల్ సెల్, అనీమియా పరీక్షలు నిర్వహించాలని చెప్పారు. అదేవిధంగా సురక్షితమైన తాగునీటిని అందించాలని తెలిపారు. ప్రతి పాఠశాలలో పచ్చదనం మరియు పరిశుభ్రత నిర్వహించాలని సూచించారు. విద్యార్థులకు సురక్షితమైన మరియు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకోవాలని అన్నారు. మరుగుదొడ్లు, తరగతి గదులు, భోజన ప్రదేశాలు, క్వార్టర్లు మరియు హాస్టళ్ల నిర్వహణతో సహా రోజువారీ శుభ్రపరిచే దినచర్యలను ఖచ్చితంగా అమలు చేయాలని మరియు క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని తేల్చిచెప్పారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచే విద్యార్థులకు ప్రభావవంతమైన ఫలితాలను సాధించడానికి వచ్చే విద్యా సంవత్సరం నుండి అన్ని సంస్థలలో సూపర్ 50 మోడల్ అమలు చేయాలని అన్నారు. విద్యార్థులను అత్యుత్తమంగా, భవిష్యత్తులో మరింత నేర్చుకునేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని అన్నారు. భవిష్యత్తులో నేర్చుకునేవారికి అదనపు తరగతులతో కూడిన కేంద్రీకృత కార్యాచరణ ప్రణాళికకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. బాలికల విద్యాలయాల్లో సీసీటీవీలను ఏర్పాటు చేసి, విద్యార్థుల భద్రత మరియు నిఘాను ఉంచాలని పేర్కొన్నారు. ఈ ప్రక్రియను పర్యవేక్షించడానికి నోడల్ అధికారిని నియమించడం తప్పనిసరి అని, జిల్లా అధికారుల ముందస్తు అనుమతి లేకుండా బయటి వ్యక్తులను ప్రాంగణంలోకి అనుమతించకూడదని స్పష్టం చేశారు. ప్రతి నెలా మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ లపై ఆడపిల్లలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఉపాధ్యాయ,తల్లిదండ్రుల సమావేశాలను నిర్వహించాలని, విద్యార్థుల సమగ్ర అభివృద్ధిని ప్రోత్సహించడానికి మరియు సమర్థవంతమైన విద్యను అమలుచేసేందుకు ఇది దోహదపడుతుందన్నారు. ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఆర్.కృష్ణవేణి, ఉప విద్యాశాఖాధికారి, జిల్లా మలేరియా అధికారి వై.మణి, ప్రోగ్రాం అధికారి డా.టి.జగన్మోహన్ రావు, గిరిజన సంక్షేమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్స్, వసతి సంక్షేమ అధికారులు, సహాయ వసతి సంక్షేమ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ రిసోర్స్ కేంద్ర నిర్మాణాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

**విశాలాంధ్ర - పార్వతీపురం :** పార్వతిపురంలో నిర్మాణంలో ఉన్న పంచాయతీ రిసోర్స్ కేంద్ర భవనాన్ని జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్ గురువారం ఆకస్మికంగా పరిశీలించారు. నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. నిర్మాణం నాణ్యంగా ఉండాలని, నాణ్యతలో రాజీ పడరాదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఈఈ, ఎంఈఓ చంద్రమౌళి, పంచాయతీరాజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఎటపాకలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**విశాలాంధ్ర - ఎటపాక :** మండలంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా వన మహోత్సవ కార్యక్రమం ఎంపీడీవో కార్యాలయం, తాహసిల్దార్ కార్యాలయంలో బీజేపీ యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మూడే సతీష్ కుమార్ నాయక్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎటపాక సర్కిల్ ఇన్స్పెక్టర్ కన్నప్ప రాజు, తాహసిల్దార్ కారం సుబ్బారావు, ఎంపీడీవో ప్రేమ్ సాగర్, ఎంపీపీ కాక కామేశ్వరి, టిడిపి సీనియర్ నాయకులు పాటి చలపతిరావు, ఎటపాక పంచాయతీ సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు, ఐటిడిపి క్లస్టర్ ఇంచార్జ్ బాచినేని శ్రీకాంత్ పాలడుగు నవీన్ వీఆర్వో మోసం రామ్మూర్తి, ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది రెవెన్యూ కార్యాలయం సిబ్బంది యూత్ ట్రైనింగ్ సెంటర్లో శిక్షణ పొందుతున్న విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పచ్చని చెట్టు - ఆరోగ్యానికి తొలి మెట్టు

**విశాలాంధ్ర - బెలగాం :** పచ్చని చెట్టు - ఆరోగ్యానికి తొలి మెట్టని రెండవ అదనపు జిల్లా జడ్జి ఎస్. దామోదరరావు అన్నారు. గురువారం అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లా కోర్టు ఆవరణలో ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు మొక్కలను నాటాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితులలో కాలుష్యం విపరీతంగా పెరిగిపోయిందని, అందువల్ల గాలిలో తేమ శాతం తగ్గిపోయిందన్నారు. మొక్కలు పెంచకపోవడం వలన ప్రాణవాయువు అందడానికి అవస్థలు పడుతున్నామని పేర్కొన్నారు. పుట్టినరోజు, పెళ్లిరోజులకు వచ్చే అతిధులకు గిఫ్ట్ లు కన్నా మొక్కలను బహుమతిగా ఇవ్వాలని సూచించారు. మొక్కల పెంపకంలో ప్రతీ ఒక్కరు భాద్యత తీసుకోవాలన్నారు. మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు నల్ల శ్రీనివాసరావు, పార్వతీపురం పురపాలక శాఖ కమీషనర్ సిహెచ్. వెంకటేశ్వర్లు, లోక్ అదాలత్ సభ్యులు టి. జోగారావు, మాజీ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి. వెంకటరావు, స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు ఎస్. ప్రభాకరరావు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో చింతూరు ఐటీడీఏ పీఓ పర్యటన

**విశాలాంధ్ర - ఎటపాక :** మండలంలోని తోటపల్లి గ్రామపంచాయతీనీ చింతూరు ఐటిడిఏ పీవో అపూర్వ భరత్ పర్యటించారు. పంచాయతీ పరిధిలోని కుసుమాన పల్లి గ్రామ పరిధిలో... అలుగువాగు ప్రాజెక్టు కుడి కాలవ పూర్తిగా తీవ్ర వర్షాభావాల వల్ల పూడికలు ఏర్పడి కాలువ కోతకు గురై గండ్లు పడుతున్నాయని తద్వారా రైతులు ఇబ్బంది పడుతున్నారని, అనేకసార్లు రైతులు తమ సొంత ఖర్చులతో ఈ కాలువ మరమ్మతులు చేపట్టారని ఇకనైనా ఈ యొక్క అలుగు వాగు కాలువను సుమారు ఐదు కిలోమీటర్ల మేర మరమ్మతులు చేసి ప్రాజెక్టు గేటును ఏర్పాటు చేసినట్లయితే కుసుమానపల్లి, రేగడి గట్టు, ఒడ్డు గుంపు, బొడ్డుగూడెం, పండు వారి గూడెం, అయ్యవారిపేట, తోటపల్లి ఎర్ర బోరు గ్రామాల రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు మోసం కన్నా చింతూరు ఐటీడీఏ పి వో అపూర్వ భరత్ దృష్టికి తీసుకువెళ్లగా గురువారం పిఓ ప్రత్యేకంగా అలుగు వాగు కాలవను పరిశీలించి మరమ్మతులు చేయిస్తామని గేటు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. టీపి వీడు పంచాయతీ లోని గొల్ల గూడెం, తోటపల్లి గ్రామానికి మధ్య వంతెన వరదకు కొట్టుకొని పోయింది. టీపీ వీడు సర్పంచ్ మోసం రాజులు, బచినేని మల్లయ్య, పూసం నాగేశ్వరావు, సున్నం. బొజ్జయ్య, పిఇటీ రమేష్, అపకా. నాగేష్, పూసం. బాబురావు, ఇరపా. బాలరాజు, సున్నం, వెంకటేష్, కోర్స రాజయ్య, సీతాపురం నుండి గొల్లగూడెం వెళ్లే గ్రామానికి వెళ్లే గ్రామానికి దారిలో కలవర్టు కొట్టుకొని పోయినందున పునః నిర్మాణం కోసం దాన్ని సందర్శించిన పిఓకి వివరములు వివరిస్తున్న గ్రామ ప్రెసిడెంట్ మోసం రాజులు, ఇంచార్జ్ బాచినేని మల్లేశ్వరరావు బూత్‌కన్వీనర్ నల్లజాల శ్రీనివాసరావు తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలి

**విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ :** పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వర్లు కోరారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మున్సిపల్ కార్యాలయం నుంచి ర్యాలీ నిర్వహించారు. అనంతరం అన్న కాంటీన్ నుండి ప్రభుత్వ జూనియర్ కాలేజీ రోడ్ నందు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి.లక్ష్మి, డిఈ జె.శ్రీనివాసరాజులు ఏఈలు సన్యాసిరావు అప్పారావు పట్టణ ప్రణాళిక విభాగ అధికారి ప్రమీల రాణి, శానిటరీ ఇన్స్పెక్టర్ కెవిపి రాజు, రెవెన్యూ అధికారి డి రుబెన్, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు బి ఈశ్వరరావు, జి వినయ్, ఏఎస్ఓ వీరు నాయుడు, జే ఏ ఓ అశోక్ కుమార్, ఎలక్ట్రికల్ ఏఈ దివ్య, పలువురు పాలకవర్గ సభ్యులు తోపాటు వివిధ విభాగాల సిబ్బంది, సచివాలయాల సిబ్బంది,ప్లానింగ్ సెక్రటరీ లు, శానిటేషన్ సెక్రటరీలు,ఇంజనీరింగ్ సెక్రటరీలు, మెప్మా సిబ్బంది, పొదుపు సంఘ మహిళా సభ్యులు, ఏఎన్ఎంలు, ఆశా కార్య కర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

## కాఫీ మొక్కల పెంపకంతో ఆర్థిక చేయూత

### ఐటీడీఏ కాఫీ విభాగం ఏఈఓ ధర్మరాయి

**విశాలాంధ్ర - చింతపల్లి :** కాఫీ మొక్కల పెంపకంతో పర్యావరణం పరిరక్షించ బడడంతో పాటు ఆ మొక్కలు పెంచుకున్న వారికి ఆర్థికంగా నిలదొక్కుకునే అవకాశం ఉంటుందని ఐటిడిఏ కాఫీ విభాగానికి చెందిన ఏఈఓ ధర్మారాయి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం వన మహోత్సవంలో భాగంగా గురువారం మండలంలోని మారుమూల పంచాయతీలైన తమ్మంగుల, కుడుము సారి పంచాయతీలలోని వివిధ గ్రామాలలో 2250 కాఫీ మొక్కలు నాటడం జరిగిందని అన్నారు. వీటి పెంపకం వలన ఆయా గ్రామాల్లోని గిరిజనులకు ఆర్థికంగా నిలదొక్కుకునే అవకాశం ఏర్పడుతుందని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ శాఖ ఉద్యోగులు, సిబ్బంది, ఆయా గ్రామాల గిరిజనులు పాల్గొన్నారు.

## మొక్కలు పెంచడం అనివార్యం

### డాక్టర్ మహేష్

**విశాలాంధ్ర - కూనవరం :** ప్రతి ఒక్కరూ తప్పకుండా మొక్కలు నాటాలని, నాటడమే కాకుండా అవి పెరిగి చెట్లు అయ్యేవరకు బాధ్యత తీసుకోవడం అనివార్యమని కూనవరం సిహెచ్ సి సూపరింటెండెంట్ డా. కే మహేష్ బాబు అన్నారు. కోతులగుట్ట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు ప్రపంచ పర్యావరణ దినోత్సవం వన మహోత్సవ కార్యక్రమంలోమొక్కలు నాటిన వైద్య బృందం ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు తప్పకుండా మొక్కలు నాటి పచ్చని చెట్లు పెంచడం ద్వారా మాత్రమే పర్యావరణాన్ని కాపాడుకోగలమని తెలిపారు. పర్యావరణాన్ని మనం కాపాడకపోతే మనల్ని ఎవరూ కాపాడలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా. సీ. తేజ ఫార్మసిస్ట్ తుష్టి జోగారావు జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి ఎన్ఆర్ సీ కౌన్సిలర్ కె రమేష్, తులసి, తేజ, తెల్లం ప్రసాద్, కూర జోగయ్య ల్యాబ్, టెక్నీషియన్ నగేష్, మరియమ్మ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పురుషోత్తపట్నంలో ఆలయ పున:ప్రతిష్ట

**విశాలాంధ్ర - ఎటపాక :** పురుషోత్తపట్నం గ్రామంలోని ఆలయ పున: ప్రతిష్ట కార్యక్రమాలలో భాగంగా మొదటి రోజున మంగళ తోరణాలంకరణ, పంచ పల్లవ తోరణా అలంకరణ, గ్రామదేవతల ఆహ్వానం, విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, అంకురార్పణం పంచగ వ్యప్రాసన, యాగశాల ప్రవేశం, ప్రధాన కలశ స్థాపన, యోగినీ క్షేత్రపాలక, వాస్తు నవగ్రహ, సర్వతోభద్ర మండపా రాధనలు, వేద పారాయణం, అగ్ని మథనం, అగ్ని ప్రతిష్ఠాపన, లక్ష్మీ గణపతి హెూమం, నవగ్రహ హెూమం, జలాధివాసం, ప్రదోష కాలార్చన, మహా నివేదన, నీరాజనం మహా మంత్రపుష్పములు, తీర్థ ప్రసాదములు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం నకు గ్రామంలోని 15 జంటలు హెూమం దగ్గర కూర్చోన్నారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తపట్నం ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులందరూ పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

## 3 కేజీల గంజాయితో వ్యక్తి అరెస్ట్

**విశాలాంధ్ర - మోతుగూడెం :** డొంకరాయి ఎస్సై శివకుమార్ కు రాబడిన ఖచ్చితమైన సమాచారం మేరకు డొంకరాయి గ్రామ శివారులో అనుమానాస్పదంగా తిరుకుతున్న లంకదాసి శివ కుమార్ (28) ను అదుపులోకి తీసుకొని విచారించగా 3కేజీల గంజాయిను ఒడిశా రాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో కొనుగోలు చేసి హైదరాబాద్‌కు తరలిస్తున్నట్లు తెలియజేశారు. మధ్యవర్తులు, గెజిటెడ్ అధికారి ముందు స్టేట్మెంట్ ఇచ్చిన దాని ప్రకారం ముద్దాయి లంకదాసి శివ కుమార్‌ను అరెస్ట్ చేసి రిమాండ్ తరలించారు.

## ఏపీ జెన్‌కో ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం



**విశాలాంధ్ర - సీలేరు :** జీకేవీధి మండలం సీలేరులో గురువారం ఏపీ జెన్‌కో ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలు చోట్ల మొక్కలను నాటారు. ఏపీ జెన్‌కో అధికారులు హాజరై మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలన్నారు. ఈ ప్రకృతిపై మనకి ఎంత హక్కు ఉందో దీనిని పరిరక్షించవలసిన బాధ్యత అంతకుమించి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

# రహదారి విస్తరణలో వివక్ష తగదు : జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య

**విశాలాంధ్ర - చింతపల్లి :** మండల కేంద్రంలో నిర్వహిస్తున్న రహదారుల విస్తరణలో వివక్ష చూపుతున్న ప్రభుత్వంపై ప్రజలు తిరుగుబాటుబావుట ఎగురవేయాలని జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య అన్నారు. గడచిన వారం రోజులుగా చింతపల్లి మండల కేంద్రంలో జరుగుతున్న ప్రధాన రహదారి విస్తరణ కు సంబంధించి జరుగుతున్న కార్యక్రమాలను గురువారం పరిశీలించిన ఆయన విలేకరులతో మాట్లాడుతూ జాతీయ రహదారి విస్తరణ పనులలో భాగంగా చింతపల్లి టీ జంక్షన్ నుండి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వరకు ఒకే విధమైన కొలతలు లేవని, రెవిన్యూ అధికారులు కొందరికి ఒకలా, మరి కొందరికి మరోలా లెక్కలు చూపిస్తున్నారని, దీనివలన ప్రజల్లో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. రెవెన్యూ లెక్కలని పంచాయతీ లెక్కలని చూపించి గ్రామంలో 37 మీటర్లు, 42 మీటర్లు ,100 మీటర్లు, 120 మీటర్లు అంటూ అంతా గందరగోళానికి దారితీస్తుందని, వ్యాపారులలోనే గాక గ్రామస్తులలోను ఈ పరిస్థితి గందరగోళాన్ని తలపిస్తుందని అన్నారు. రహదారి వెడల్పు కార్యక్రమం అంటే అంతా ఒకేలా ఉండాలని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ట్రాఫిక్ సమస్య అనేది లేకుండా చూడవలసిన అధికారులు, దానిని మించి దుకాణాలపై పూర్తి ప్రభావం చూపడంతో ఎంతోమంది చిరు వ్యాపారులు ఉపాధి కోల్పోయే పరిస్థితి ఉందన్నారు. ట్రాఫిక్ సమస్య తొలగించేందుకు రహదారి విస్తరణ చేయడాన్ని స్వాగతి స్తున్నామని, కానీ కొన్ని ప్రదేశాల్లో వివక్షత కనబడుతుందన్నారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ కలగ జేసుకొని అందరికీ సమ న్యాయం జరిగేలా చూడాలని ఆయన కోరారు. నోటీసులు కూడా ఇవ్వకుండా ఆగమేఘాల మీద దుకాణాలను తొలగించడం బాధాకరమన్నారు. ఇటువంటి దుష్పరిణామాలు ప్రభుత్వాలపై ప్రభావం చూపడమే కాక, అధికారులు, ప్రజాప్రతినిధులపై కూడా చెడు అభిప్రాయాన్ని కలిగిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు వైకాపా నాయకులు జెల్లి సుధాకర్, బూసరి కృష్ణారావు, సాగిన గంగన్న పడాల్, ఆటో యూనియన్ అధ్యక్షులు సంపరి రమణ పాల్గొన్నారు.

## ఏపీ మోడల్ స్కూల్‌లో ప్రవేశానికి ఆన్లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానం

### ప్రిన్సిపాల్ వి.రామలక్ష్మి

**విశాలాంధ్ర - కురుపాం :** కురుపాం ఎపి మోడల్ స్కూల్ లో మిగిలిన సీట్లు భర్తీ కోసం ఆన్లైన్ దరఖాస్తులు కోరుతున్నామని ప్రిన్సిపాల్ వి.రామలక్ష్మి ప్రకటించారు. ఆదర్శ పాఠశాలల్లో ఆరో తరగతితో పాటు 7, 8, 9, ఇంటర్మీడియట్ మొదటి ఏడాదిలో మిగిలిపోయిన సీట్లను భర్తీ చేయాలని పాఠశాల విద్యాశాఖ ఆదేశాలు మేరకు ప్రకటన చేశారు. వీటి కోసం ఆన్లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని. ప్రవేశాలకు రిజిస్ట్రేషన్ ఫీజును చెల్లించేందుకు జూన్ 5 నుంచి 20 వరకు అవకాశం కల్పించిందని. ఆన్ లైన్లో 10 నుంచి 20 వరకు దరఖాస్తులు స్వీకరించబడతాయని తెలిపారు. గతంలో ప్రవేశ పరీక్ష రాయని విద్యార్థులకు పాఠశాల స్థాయిలో 24న నిర్వహిస్తారు. ఎంపికైన విద్యార్థుల జాబితాను 25న విడుదల చేయబడును. 26న ధ్రువపత్రాలను పరిశీలిఇంచబడతాయని , మరిన్ని వివరాలు కోసం పాఠశాలపనివేలలో సంప్రదించవలసిందిగా కోరారు. అర్హత గల విద్యార్థులు తప్పక ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మొదటి విడతలో దరఖాస్తు చేసుకున్న విద్యార్థుల నుండి 6వ తరగతి మరియు ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశం కోసం ఎంపికైన విద్యార్థులు జాబితా విడుదల చేయడం జరిగింది. ధృవ పత్రాలతో పాఠశాలకు హాజరు కావనల్సిందిగా కోరారు.

## పర్యావరణాన్ని కాపాడుట మన అందరి బాధ్యత

**విశాలాంధ్ర - అడ్డతీగల :** మండలంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా వనం మనం కార్యక్రమంలో భాగంగా ఈ రోజు మొక్కలు నాటారు. అల్లూరి సీతారామరాజు జిల్లా బిజెపి కార్యదర్శి ఈరోజు స్వప్న కుమారి మాట్లాడుతూ వచ్చని చెట్లు ప్రగతికి మెట్లు. ఈనాడు ఒక మొక్కను నాటితే స్వచ్ఛమైన ఆరోగ్యం ఆక్సిజన్ సమతుల్యత కాపాడుతూ మానవాలికి ఉపయోగపడతాయని ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా వనాలను కాపాడాలని తద్వారా ఆ వనాలు మనల్ని కాపాడతాయని అందరూ వనాలను పెంచి ప్రకృతిని కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడ్డతీగల మండల టిడిపి పార్టీ ప్రెసిడెంట్ జర్త వెంకట రమణారెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు సత్తి సత్తి రెడ్డి, వంక సతీష్, ఎడ్ల శ్రీను, జనసేన నాయకులు కుప్పల జయరాం, సత్య ప్రసాద్, పల్లాల రవి, కాలేజీ చైర్మన్ చెక్క వీర లక్ష్మి, పంచాయితీ అధ్యక్షులు చెక్క అబ్బులు, యూనిట్ ఇన్చార్జి కామన బుజ్జి, గ్రామ కమిటీ ప్రెసిడెంట్ కండవల్లే రామకృష్ణ, టిడిపి యూత్ ప్రెసిడెంట్ చదువు రామకృష్ణ, మరియు మండల స్థాయి అధికారులు ఎస్.సెహన్ షా రేంజ్ ఆఫీసర్ అడ్డతీగల, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ కె.రాజారావు, పి.శ్రీనివాస్ ఎంఈఓ అడ్డతీగల, ఎస్.కుశలన్న హెచ్ఎం కొట్టం పాలెం, పి.మంగరాజు హెచ్ఎం జడ్పీహెచ్ఎస్ అడ్డతీగల, కే.ఎర్రపు దొర ఆర్ఐ అడ్డతీగల, ఏపీవోలు జే.అరవాలు గారు మరియు బి. చిరంజీవి గారు, ఎం.నాగమణి పిడి జెడ్ఏ హెచ్ ఎస్ అడ్డతీగల, పి.సునీల్ కుమార్ పిఈటి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పంట కుంటల వద్ద మొక్కలు నాటిన ఎంపీపీ శెట్టి నీలవేణి

**విశాలాంధ్ర - అనంతగిరి :** ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా ఎంజిఎన్ఆర్ఈజిఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అనంతగిరి ఎంపీపీ శెట్టి నీలవేణి పాల్గొని పంట కుంటల వద్ద మొక్కలను నాటారు. అనంతగిరి మండలంలోని చిలకలగెడ్డ పంచాయతీ వెంకయ్యపాలెం గ్రామంలో పంట కుంటల వద్ద జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఉచితంగా అందజేసిన మొక్కలను ఆమె నాటారు. చెరువుల వల్ల పంటలకు నీరు అందడంతో పాటు భూగర్భ జలాలు సంరక్షింపబడతాయని వాటి గట్లపై మొక్కలను పెంచడం ద్వారా గట్లు కోతకు గురి అవకుండా ఉండడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ఎంతగానో దోహద పడతాయని ఆమె అన్నారు. ఈ మేరకు మండలంలో 8000 మొక్కలను పంట కుంటల వద్ద నాటుతున్నట్లు ఎంపీడీవో ఏవివి కుమార్ తెలిపారు. పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అప్పారావు, ఎంపీటీసీ మిథుల, ఏపీవోలు నాయుడు, అర్జున్ పలువురు నాయకులు సుబ్బారావు, భీమరాజ్, జగన్, చంటి పాల్గొన్నారు.

## అక్రమ నాటు సారా అమ్మకాలపై దాడి.. ముగ్గురు అరెస్ట్

### ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ సిఐ పి.శ్రీనివాస్

**విశాలాంధ్ర - కురుపాం :** కురుపాం ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ సిబ్బంది మరియు స్టేట్ టాస్క్ ఫోర్స్, మంగళగిరి సిబ్బంది తో కలిసి అక్రమంగా నాటు సారా తయారీ నిరోదించే కార్యక్రమంలో భాగంగా దాడులు చేసి ముగ్గురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 60 లీటర్ నాటు సారా సీజ్ చేసి, 400 లీటర్ల పులిసిన బెల్లం వూట ను ధ్వంసం చేసి ముగ్గురు వ్యక్తులు ను అదుపులోకి తీసుకున్నట్లు సిఐ పి.శ్రీనివాస్ తెలిపారు. గురువారం నాటు సారా వండుతున్న చిన మెరంగి కి చెందిన వెలగాడ కిరణ్ మరియు జన్యాల కృష్ణం రాజును అదుపులోనికి తీసుకొని వీరికి సారా తయారీ సామాగ్రి సమకూర్చి వీరితో నాటు సారాయీ వండిస్తున్న మీసాల రోజాను అరెస్ట్ చేసి మీసాల స్వప్న పై కూడా కేసు నమోదు చేసి ముగ్గురిని రిమాండ్ నిమిత్తము కోర్టు లో హాజరు పరిచారు. ఈ సందర్భంగా సీఐ పి. శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామలలో నాటుసారా తయారీ రవాణా, అమ్మకాలు చేసి ప్రజలు ఆరోగ్యంనికి హాని కలిగిస్తే అటువంటి వారిపై పిడి చట్టం ప్రయోగిస్తామని హెచ్చరించారు. తెలుపుతూ నవోదయ 2.0లో భాగంగా గ్రామాలను నాటు సారా లేని గ్రీన్ విలేజ్ గా ప్రకటించ డానికి ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు అందరు సంహకరించాలని కోరడమైనది .ఈ కార్యక్రమం ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ జె రాజశేఖర్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతిభ అవార్డుకు ఎంపికైన అనూప్ కాలేజ్ విద్యార్థిని

**విశాలాంధ్ర - అడ్డతీగల :** మండలలో కాలేజ్ నందు ఎంపిహెచ్ డబ్ల్యు, ఇంటర్మీడియట్ ఒకేషనల్ చదువుతున్న ప్రవర్థిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన ప్రతిభ అవార్డుకు తమ అనూప్ కాలేజీలో చదువుతున్న ప్రవర్థిని ప్రతిభా అవార్డుకు ఎంపికవ్వడం తమకెంతో గర్వకారణం అని ప్రిన్సిపల్ ఆశీర్వాదం తెలిపారు. చింతూరు ఏరియా మురుమురు గ్రామానికి చెందిన ప్రవర్థిని ఇంటర్మీడియట్ ఒకేషనల్‌లో ఎంపిహెచ్‌డబ్ల్యులో ఈ సంవత్సరం జరిగిన పరీక్ష ఫలితాలలో 1000 మార్కులకు గానూ 927 మార్పు సాధించి జిల్లాలోనే ఒకేషనల్ కాలేజీలలో ప్రప్రథమంగా నిలిచి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన ప్రతిభ అవార్డుకు ఎంపికయింది. ఈ నెల తొమ్మిదో తేదీ పాడేరులో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు అధికారుల చేతుల మీదుగా ప్రతిభా అవార్డును తీసుకోనుంది దీనిలో 20000. వేల రూపాయల నగదును మరియు బంగారు పతకంను బహుకరించనున్నారు.

## గ్రామీణ మంచి నీటి సరఫరా, పారిశుధ్యం విభాగం ఆధ్వర్యంలో మొక్కల నాటే కార్యక్రమం

**విశాలాంధ్ర - పార్వతీపురం :** జిల్లాలో గ్రామీణ నీటి సరావరా, పారిశుధ్యం విభాగం, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటేకార్యక్రమాన్ని నిర్వహించినట్లు జిల్లా ఆర్డబ్ల్యుఎస్ కార్యనిర్వహణ అధికారి ఓ.ప్రభాకర్ రావు తెలిపారు. జిల్లాలోని 15 మండలాల్లో ఆర్డబ్ల్యుఎస్ అధికారులు, స్వచ్ఛ ఆంధ్ర ఎం ఆర్‌సిలు, సిబ్బంది, గ్రీన్ అంబాసిడర్లు, జిల్లా మండల స్థాయి గ్రామీణ నీటి సరాపర విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొని మొక్కలను నాటారు. పర్యావరణ పరిరక్షణ కోసం అందరం విరివిగా మొక్కలు నాటాలని తెలిపారు. కార్యాలయ ఆవరణలో కూడా మొక్కలను నాటడం జరిగిందన్నారు. పర్యావరణం కలుషితం కాకుండా ఉండాలంటే మొక్కలు నాటాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు.

## పుష్పశ్రీవాణి దంపతులకు కృతజ్ఞతలు

**విశాలాంధ్ర - కురుపాం :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నూతనంగా రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శిగా జడ్పీ కోఆప్షన్ మెంబర్ షేక్ నిషార్‌ను, రాష్ట్ర ప్రభుత్వ పించనర్ల విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు గా ఎంపీటీసీ టి.వి.ఎస్. ఎస్. సోమ యాజులు ను నియమించిన సందర్భంగా గురువారం సాయంత్రం చినమేరంగిలో మాజీ ఉపముఖ్యమంత్రి పాముల పుష్పశ్రీవాణి, మన్యం జిల్లా వైసీపీ అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్తు రాజు లను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా దుశ్శాలువ తో శన్మానించి జ్ఞాపిక అందజేసి ధన్యవాదాలు తెలిపారు. ఎంపీపీ శెట్టి పద్మావతి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.